క్లుప్తంగా

జూన్ 2న ఫ్లూట్ ఫెస్టివల్

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జూన్ 2న పిల్లనేగ్రోవి ఉత్సవం (ఫ్లూట్ ఫెస్టివల్) నిర్వహించనున్నట్లు నిర్వహకుడు తూలిక ప్రకాష్ తెలిపారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను శనివారం డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ.. ఉత్సవానికి సంబంధించి భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి సంగీత, పిల్లనేగ్రోవి కళాకారులు హాజరై తమ ప్రతిభను ప్రదర్శిస్తారని అన్నారు. కార్యక్రమంలో గోళ్ల భూపతిరావు, డేగల చంద్రరావు, ప్రణయ్‌రావు, సంతోష్‌రావు, శుభోద్ రితిన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణుడి రూపంలో విగ్రహం వద్దు

దమ్మపేట: ఖమ్మం జిల్లా కేంద్రంలో శ్రీకృష్ణుడి రూపంలో ఆవిష్కరించనున్న ఎన్టీఆర్ విగ్రహంపై దమ్మపేట మండల యాదవ సంఘం సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు జోనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడారు. మంత్రి అజయ్‌కుమార్ తమ కుల దైవం శ్రీకృష్ణుడి రూపంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వల్ల రాబోయే తరాలు ఎన్టీఆర్‌ను శ్రీకృష్ణుడిగా భ్రమించే అవకాశముందని పేర్కొన్నారు. కార్యక్రమంలో దొడ్డాకుల రాజేశ్వరరావు, యర్రగొర్ల రాధక్రిష్ణ, చిక్కిరాల మల్లేశ్వరరావు, ముళ్లపూడి వెంకటరమణ, సాయిల నర్సీ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలి

మణుగూరురూరల్: మండల పరిధిలోని కొత్త కొండాపురం, కొత్త కొమ్ముగూడెం, శాంతినగర్ గ్రామాల్లో హిందూ శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఇఫ్టూ నాయకులు నాసర్‌పాషా ప్రభుత్వాన్ని శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా గ్రామాలకు శ్మశానవాటిక స్థలం లేకపోవడంతో దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే వారి అంత్య క్రియలకు కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షా కాలంలోనైతే వారి వెతలు చెప్పనలవి కాదన్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా గ్రామాలకు స్మశానవాటిక స్థలం కేటాయించడంతో పాటు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బంగారి శ్రీకాంత్, సతీష్, శ్రీరామ్, హరికృష్ణ, రాంబాబు, సంపత్ కుమార్, రాజారావు, నాగస్వరూప తదితరులు పాల్గొన్నారు.

ర్యాంకు సాధించిన విద్యార్థినికి సన్మానం

చండ్రుగొండ: ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థిని చింతల సింధును కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. పేద కుటుంబానికి చెందిన సింధు ఖమ్మంలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ ఫస్ట్‌ఇయర్ చదువుతోంది. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఎంపీసీ గ్రూప్‌లో 467/470 మార్కులు సాధించింది. సింధుకు ప్రభుత్వం ఉచిత కార్పొరేట్ విద్య, బస్‌పాస్ అందించాలని జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ గుగులోతు బాబు, నల్లమోతు రమణ, ఇంజం అప్పారావు, గోవిద్ రెడ్డి, సర్పంచ్ పద్దం వినోద్, మాజీ సర్పంచ్ రుక్మిణి, అంతటి రామకృష్ణ, బొర్రా సురేష్, వాసం శ్రీను, మనోహర్ పాల్గొన్నారు.

సావిత్రమ్మకు పలువురి నివాళి

బూర్గంపాడు: బూర్గంపాడుకు చెందిన ప్రముఖ వైద్యుడు చెన్నం సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చెన్నం సూర్యప్రసాద్‌ల మాతృమూర్తి చెన్నం సావిత్రమ్మ(94) అనారోగ్యం మూలాన శనివారం తెల్లవారుజామున కన్నుమూశారు. బూర్గంపాడు మండలంలోని పలువురు పేదలకు ఆమె అన్నివిధాలా సాయం చేస్తు అండగా ఉన్నారు. ఆమె మృతదేహాన్ని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు సందర్శించి నివాళులర్పించారు. భద్రాచలం, కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాలకు చెందిన పలువురు వైద్యులు సావిత్రమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉపాధ్యాయురాలికి..

మణుగూరురూరల్: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తకొండాపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కోడి నాగమణి(33) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందగా.. పినపాక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సతీమణి సుధారాణి, ఇఫ్టూ నాయకులు నాసర్ పాషా, సీఐటీయూ నాయకులు టీవీఎంవీ ప్రసాద్, ఈశ్వర్‌రావులు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ.. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఐస్ యాపిల్‌కు డిమాండ్

- తాటిముంజల్లో పుష్కలంగా పోషకాలు
- వేసవి తాపానికి ఉపశమనం
- కొనుగోలుకు ప్రజలు ఆసక్తి
- అమ్మకందారులకు రెండు నెలల పాటు ఉపాధి


తాటి ముంజలను విక్రయిస్తున్న వ్యాపారులు

సండే స్పెషల్

భద్రాచలంటౌన్: రోజురోజుకూ పెరుగుతున్న ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు పుచ్చకాయలు, కొబ్బరి నీరు, మామిడి కాయలతో పాటు తాటికాయలు గుర్తుకొస్తున్నాయి. ప్రతి సీజన్‌లో దొరికే పండ్లను ఎవరైన సేరించవచ్చు. కానీ తాటి ముంజల సేకరణ అలా కాదు కొందురు మాత్రమే చెట్టెక్కి వాటిని కిందకు దించాలి. అందుకే తాటి ముంజల సేకరణకు ఒకరిద్దరి వల్ల కాకపావడంతో బృందంగా ఉండి సేకరించి విక్రయిస్తారు. దీని ఆకారం, రంగు, రుచిని చూసి బ్రిటీష్ వారు దీనికి ఐస్ ఆఫిల్ అని పేరు పెట్టారు. ఎండ తీవ్రత తగ్గించుకోవడానికి ఏజెన్సీ పట్టణ, పల్లెలలో ప్రజలు ప్రధానంగా ఆశ్రయించేది సమ్మర్ యాఫిల్‌గా పేరొందిన తాటి ముంజలనే. వాటిని రోజు తింటుంటే వేసవి కూడా ఎంతో చల్లగా ఉంటుంది. ఇప్పుడు పట్టణాలకూ.. నగరాలకూ తాటి ముంజలు వస్తున్నాయి. భద్రాచలం పట్టణంతో పాటు పలు ప్రాంతాలలో పలువురు తాటి ముంజలను విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు.

పోషకాలు ఫుల్..

తాటి ముంజలో పోషకాలు విలువలు ఎక్కువే ఉంటాయి. 100 గ్రామలు ముంజల్లో 43 కేలరీల శక్తి ఉంటుంది. దీంట్లో విటమిన్-ఏ సమృద్ధిగా ఉంటుంది. బీ, సీ విటమిన్లూ ఉండి అరటి పండు స్థాయిలో వీటిలోనూ పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడటమే కాకుండా శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపుతుంది. ఇంకా ఐరన్, జింక్, ఫాస్ఫరస్, కాల్షియం లాంటి ఖనిజ లవణాలూ ఉంటాయి. ముంజల్లో అధిక శాతం నీరు ఉండడంవల్లన వీటిని తినడం ద్వారా డీహైడ్రేషన్ రాకుండా చూసుకోవచ్చు. అందుకే పిల్లలూ పెద్దలూ ముంజలు తినడానికి ఆసక్తి చూపుతారు.

రెండు నెలలు ఉపాధి

భద్రాచలం ఏజెన్సీ గ్రామాల్లో చాలా మంది గిరిజనులు తాటి ముంజలను విక్రయిస్తూ వేసవిలో ఉపాధి పొందుతున్నారు. ఇలా వీరు రెండు నెలల పాటు పట్టణాలలోని ప్రధాన సెంటర్లలో విక్రయించి ఉపాధి పొందుతున్నారు. తాటి ముంజల సేకరణ చాలా కష్టంతో కూడిన పని. తాటి చెట్టు ఎక్కే నైపుణ్యం ఉన్నవాళ్ళు మాత్రంమే తాటి కాయలను పెద్దగా ఇబ్బంది పడకుండా చెట్టు నుంచి సేకరిస్తారు. ఇలా సేకరించిన తాటి కాయలను ఆటోలలో పట్టణాలతో పాటు ప్రధాన గ్రామాలకు తరలించి అక్కడే ముజలు తీసి డజను రూ.50కి విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో తాటి ముంజల విక్రయంతో ప్రతి వ్యక్తి నెలకు సుమారు రూ.20 వేల వరకు సంపాదిస్తున్నారు.

వేసవిలో ఉపాధి



గ్రామాల్లో వేసవి సమయంలో ఎటువంటి పనులూ లేకపోవడంతో తాటి ముంజల విక్రయాన్ని ఎంచుకున్నాం. దీని ద్వారా ఉపాధి దొరుకుతుంది. ప్రతి రోజూ ఉదయానే తాటి చెట్టు నుంచి తాయలను సేరించి ఇక్కడికి తెచ్చి విక్రయిస్తున్నాం. రోజు ఖర్చులు పోనూ రూ.600 వందల వరకు మిగుతున్నాయి.

– అపక రమేష్, తాటి ముంజల వ్యాపారి

దెబ్బతిన్న పంటల పరిశీలన


అరటి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట: ఈదురు గాలి, వర్షం తాకిడికి దెబ్బతిన్న పంటలను స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి శనివారం పరిశీలించారు. గురువారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం కారణంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో తీవ్ర పంట నష్టం జరిగింది. శనివారం దమ్మపేట గ్రామంలోని అర్బన్ కాలనీ శివారులో పంట నష్టం జరిగిన అరటి, పామాయిల్, మామిడి తోటలను ఎమ్మెల్యే పరిశీలించారు. పంట నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేసి నివేదికను త్వరగా అందజేయాలని వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. సంబంధిత ఉన్నత అధికారులు, మంత్రితో మాట్లాడి రైతులకు నష్ట పరిహారం అందేలా చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, నాయకులు దొడ్డాకుల రాజేశ్వరరావు, దారా యుగంధర్, దొడ్డా రమేష్, కొయ్యల అచ్యుతరావు, యార్లగడ్డ బాబు, చిన్నశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

మణుగూరురూరల్: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. ఐకేపీ వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. శనివారం ఈ సమ్మె 27వ రోజుకు చేరుకుంది. సమస్యలు పరిష్కరించుకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు తేల్చిచెప్పారు. కార్యక్రమంలో వీఓఏల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనుగోపాల్, మండల అధ్యక్షురాలు సులోచన, నాయకులు రమేష్, స్రవంతి, నఫీజా, పద్మ, రోజాభారతి, లలిత వీవోఏలు పాల్గొన్నారు.

దీక్షకు మద్దతు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఐకేపీ వీఓఏలు చేస్తున్న దీక్షకు టీఎస్‌యుటీఎఫ్ జిల్లా, మండల నాయకత్వం శనివారం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా టీఎస్‌యుటీఎఫ్ సీనియర్ నాయకులు పి.లక్ష్మీనారాయణ దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన మాట్లాడారు. వేతనాలు పెంచి శ్రమ దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, ఎస్ఎన్‌వీఆర్ శ్రీనివాస్, బాలు, భూషన్ రావు, టీవీఎస్ ప్రసాద్, శ్రీనివాస్, విజయబాబు తదితరులు పాల్గొన్నారు.


చర్ల: నిరసనగా భిక్షాటన చేస్తున్న గ్రామదీపికలు

చర్లలో భిక్షాటన..

చర్ల: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామదీపికలను ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండాన్ని నిరసిస్తూ శనివారం చర్లలో గ్రామదీపికలు భిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణా ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం చర్ల మండల అధ్యక్ష కార్యదర్శులు ఇర్పా అనురాధ, కె.మీనాకుమారి మాట్లాడారు. గ్రామస్థాయిలో పని చేస్తున్న తమ పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని ఆరోపించారు.

కాంగ్రెస్ విజయం.. మూడు గ్రూపుల సంబురం


సున్నం నాగమణి గ్రూపు ఆధ్వర్యంలో సంబురాలు


మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వర్గీయుల ఆధ్వర్యంలో..


మొగళ్లపు చెన్నకేశవరావు ఆధ్వర్యంలో..

అశ్వారావుపేటరూరల్: కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం ఢంకా మోగిస్తే.. ఇక్కడ ఆ పార్టీ శ్రేణులు గ్రూపులుగా పోటా పోటీగా సంబరాలు చేసుకున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఆ పార్టీ శ్రేణులు జరుపుకున్న సంబరాల్లో ఐక్యతే లేకుండా పోవడంతో విజయం సరే మీలో ఐక్యత ఏదీ అనే ప్రశ్నలు వినిపించాయి. కాంగ్రెస్ పార్టీలో గతకొంతకాలంగా స్థానిక ప్రధాన నాయకులు గ్రూపులుగా వీడిపోయి పార్టీ కార్యక్రమాలను వీడివీడిగానే నిర్వహిస్తూ వస్తున్నారు.

ఈ క్రమంలోనే మూడు గ్రూపులుగా వీడిపోయిన వీరిలో టీపీసీసీ సభ్యురాలు సున్నం నాగమణి, పార్టీ సీనియర్ నాయకులు మొగళ్లపు చెన్నకేశవరావు, మరో యూత్ నాయకుడు జ్యేష్ఠ సత్యనారాయణ (ఇక్కడ మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు వర్గీయులు కలిసి) ఆధ్వర్యంలో ఏవరికి వారే వేర్వేరుగా కర్ణాటక ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచడం చర్చనీయాంశంగా మారింది. ఒకే పార్టీ విజయాన్ని ఆ పార్టీ శ్రేణులు గంటల వ్యవధిలోనే మూడు సార్లు సంబరాలు చేసుకోడం పట్ల విమర్శలు వెల్లువెత్తున్నాయి.

దాడి కేసు నమోదు

అశ్వారావుపేటరూరల్: ఓ మహిళపై దాడికి పాల్పడిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్సై బి.రాజేశ్ కుమార్ కథనం ప్రకారం.. దొంతికుంటకు చెందిన మాచర్ల అమూల్య, ఇదే ప్రాంతానికి చెందిన మరో మహిళ కొద్ది రోజుల క్రితం గొడవ పడ్డారు. కాగా ఆ మహిళ కుమారుడు పచ్చిసీల మంగరావు ఈ నెల 11వ తేదీ అమూల్యను దుర్భాషలాడి, ఆమెపై చేతులతో దాడికి పాల్పడ్డాడు. దీనిపై శనివారం బాధితురాలు అమ్యూల చేసిన లిఖిత పూర్వక ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

హనుమాన్ చాలీసా పారాయణం

మణుగూరుటౌన్: మండలంలోని హనుమాన్ ఆలయంలో శనివారం హనుమాన్‌చాలీసా పారాయణం చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకుని హనుమాన్ మాలధారణ చేసిన వారి మధ్య పూజా కార్యక్రమాలు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా పెద్దసంఖ్యలో వచ్చే భక్తులకు అనుకుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

నేడు హనుమాన్ జయంతి

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో కొలువై ఉన్న శ్రీదాసాంజనేయ ఆలయంలో నేడు హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ శిరపు వీరరాఘవరెడ్డి, అర్చకుడు ఆరుట్ల రాజగోపాల్‌చార్యులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పలు పూజా కార్యక్రమాలు చేసి, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం హనుమాన్ చాలీసా పారాయణం ఏర్పాటు చేశామని తెలిపారు.

జోడో యాత్రతోనే విజయం

అశ్వాపురం: రాహుల్‌గాంధీ జోడోయాత్ర వల్లే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధిక ధరలపై కర్ణాటక ప్రజలు తిరగబడ్డారని, 2024లో రాహుల్‌గాంధి దేశ ప్రధాని అవుతారని అన్నారు. సమావేశంలో ఎంపీటీసీ బేతం రామకృష్ణ, సర్పంచ్ బట్టా సత్యనారాయణ, నాయకులు తూము వీరరాఘవులు, వెంకటరమణ పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమ్మెకు మద్దతు

దుమ్ముగూడెం: మండలంలోని కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా, బీఎస్పీ, టీడీపీలు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపాయి. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆ పార్టీల నాయకులు మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కరోనా కాలంలో కరోనా పేషెంట్లను గుర్తించడంతో పాటు ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా జేపీఎస్‌లు విధులు నిర్వహించారని ఆయన గుర్తుచేశారు.

కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య, ఎంపీటీసీ యలమంచి వంశీకృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామరావు, బీఎస్పీ మండల కన్వీనర్ కంచర్ల సింహాద్రి, టీడీపీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు, ప్రజాపంథా దాసరి సాయన్న పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే నినాదం


బైక్‌పై సారపాకలో పర్యటిస్తున్న ప్రభుత్వ విప్ కాంతారావు తదితరులు

బూర్గంపాడు: అభివృద్ధి, సంక్షేమమే తమ నినాదం, విధానమని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. సారపాక మేజర్ గ్రామపంచాయతీలో శనివారం రూ 1.60 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. సారపాకలోని కార్మికవాడలలో, కాలనీలలో బైక్‌పై పర్యటించి అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.గణేష్‌కాలనీ, మేడే కాలనీ, ముత్యాలమ్మపేట, సుందరయ్యనగర్, కండక్టర్స్ కాలనీ, బొగ్గుచూర ఏరియా, గాంధీనగర్, భాస్కర్‌నగర్, రాజీవ్‌నగర్, విజయ్‌నగర్, పాలకేంద్ర, బసవ్వక్యాంపులలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీసం మట్టిరోడ్లు కూడా లేని గ్రామాల్లో నేడు సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, పల్లెప్రకృతి వనాలు, వైకుంఠధామాలతో పల్లెలు ప్రగతిపథంలో దూసుకుపోతున్నాయన్నారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి కేటీఆర్‌లు అడిగిన వెంటనే వందల కోట్లరూపాయల నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. సారపాకలో ఇప్పటికే ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తిచేశామని, మరో ఐదు కోట్లు ఖర్చు చేసి అంతర్గత రహదారులు, డ్రెయినేజీలను అభివృద్ధిపరుస్తున్నామని తెలిపారు. ఆయా కార్యక్రమాలలో జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు,ఏఎంసీ చైర్మన్ పొడియం ముత్యాలమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్, బీఆర్‌టీయు అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి, బాలి శ్రీహరి,వల్లూరిపల్లి వంశీకృష్ణ, పొడియం నరేందర్, సోము రోశిరెడ్డి, గొనెల నాని, వలదాసు సాలయ్య, చట్టు ఆంజనేయులు, తిరుపతి ఏసుబు, చుక్కపల్లి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

రేగాపై వ్యాఖ్యలు గర్హనీయం


సమావేశంలో మాట్లాడుతున్న అమరేందర్, జెడ్పీటీసీ సులక్షణ

అశ్వాపురం: అభివృద్ధికి మారుపేరైన ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుపై ఎమ్మెల్యే పొదెం వీరయ్య, కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, జెడ్పీటీసీ సభ్యురాలు సూదిరెడ్డి సులక్షణ అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రేగాపై కనీస గౌరవం లేకుండా పొదెం వీరయ్య సంబోధించిన తీరును తప్పుబట్టారు. భద్రాచలం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన మీరు ఇప్పటి వరకు ఏం అభివృద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్నా అశోక్‌కుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, కొర్సా దుర్గారావు, నయీం, వెంకటరమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలి


ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

చర్ల: చర్లలో డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం చర్లలో ధర్నా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని ప్రధాన రహదారిపై బైఠాయించిన విద్యార్థులు.. డిగ్రీ విద్యార్థులకు పరీక్షా కేంద్రం లేకపోవడంతో భద్రాచలానికి వెళ్లి పరీక్షలు రాయాల్సి వస్తోందని, దూరం భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. పీడీఎస్‌యూ డివిజన్ కన్వీనర్ మునిగల శివ మాట్లాడుతూ.. చర్లలో డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసేంత వరకు ఆందోళనలు కొనసాగుతాయని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు సాయితేజ, సందీప్, ఓంకార్, మహేషత్, నందిని, అనూష, జితేంద్ర, హేమలత, మణిరత్నం, సుధారాణి, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ట్రస్ట్ వితరణ


వితరణ అందజేస్తున్న ట్రస్ట్ డైరెక్టర్ దోసపాటి నాగేశ్వరరావు

మణుగూరుటౌన్: మండల పరిధిలోని సాంబాయిగూడెం గ్రామంలో గత రెండు రోజుల క్రితం వచ్చిన అకాల గాలివానకు ఐదు కుటుంబాల ఇంటి పైకప్పులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. విషయం తెలుసుకున్న దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు శనివారం బాధిత కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి రూ.2వేలు చొప్పున మొత్తం రూ.10వేలను ట్రస్ట్ డైరెక్టర్ దోసపాటి నాగేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ రీజియన్ చైర్మన్ చిత్తలూరి రమేష్‌బాబు, క్లబ్ అధ్యక్షులు శేషు కుమార్, బేతంచర్ల వెంకటేశ్వరరావు, సాంబాయిగూడెం సర్పంచ్ కాయం తిరుపతమ్మ, వార్డు సభ్యులు జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో..

మండల పరిధిలోని సాంబాయిగూడెం గ్రామంలో గత రెండు రోజుల క్రితం వచ్చిన అకాల గాలివానకు ఐదు కుటుంబాల ఇంటి పైకప్పులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న మణుగూరు మండల యాదవ సంఘ సభ్యులు శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో రూ.9700లను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల నాయకులు శ్రీనివాసరావు, గోపి, ఆదిలింగయ్య, మల్లికార్జున్, గోవర్ధన్, రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై నియోజకవర్గాల్లో ఆ పార్టీ నాయకులు శనివారం సంబురాలు చేసుకున్నారు. ఆయా ప్రాంతాల్లోని సెంటర్లలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సందడి చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


దుమ్ముగూడెం: పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు


బూర్గంపాడు: సారపాకలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ


చర్ల: సంబరాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు


మణుగూరుటౌన్: కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ఎదుట బాణసంచా కాల్చుతూ..


కరకగూడెం: మిఠాయిలు తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 | భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 | ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గారాంప్రసాద్ -79979 58226 | టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
యస్.రవిబాబు - 99516 02914
కె. మధు - 97059 44416
ఎన్. శేషయ్య - 99121 99148